నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

శుక్రవారం 24 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 24, 2023 | NIRMAL | పేజీలు PAGES : 8



బహిరంగ సభ వేదిక



# కార్మిక క్షేత్రానికి గులాబీ బాస్

**నేడు మంచిర్యాలలో సీఎం కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'**

- అభ్యర్థి దివాకర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ పర్యటన
- భారీ ఏర్పాట్లు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు

..8లో

**గులాబీ దళపతి, ముఖ్యమంత్రి** కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కార్మిక క్షేత్రమైన మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించే 'ప్రజా ఆశీర్వాద సభ'లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో సభలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు(శుక్రవారం) బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపడానికి వస్తున్నారు. మంచిర్యాల కలెక్టరేట్ పరిధిలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా.. ఎప్పటికప్పుడు సభా వేదిక పనులను అభ్యర్థితోపాటు ఎంపీ వెంకటేశ్ నేతకాని, నియోజకవర్గ ఇన్‌చార్జి, ప్రభుత్వ విప్ భాను ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. సభకు 50 వేలకుపైగా మందిని తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. సీఎం రాక సందర్భంగా సభా ప్రాంగణం పరిధి గులాబీ మయమైంది. వీధులు, కూడళ్ల వద్ద భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు.

*- మంచిర్యాల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కారు జోరు.. జన హోరు..

- నిర్మల్ జిల్లావ్యాప్తంగా ఉధృతంగా ప్రచారం
- గడప గడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు
- మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ముందుకు..
- నిర్మల్, ముథోల్, ఖానాపూర్‌లో విస్తృత క్యాంపెయిన్



మామడ : కొరిటికల్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



ముథోల్ : రోడ్ షోలో మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి



పెంబి : రాయదారి గ్రామంలో మాట్లాడుతున్న ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

.. లోపలి పేజీల్లో



## కాంగ్రెసోళ్ల వంకర మాటలు నమ్మం..

కాంగ్రెసోళ్లు.. ధరణిపై వంకర మాటలు మాట్లాడుతున్నరు. పోర్టల్‌ను తీసేసి భూమాత తీసుకొస్తమంటున్నరు. ఆ పేరులోనే ఉన్నది 'మేత' మేయడానికని. వాళ్ల అవినీతి బుద్ధులను పోనిచ్చుకోవడం లేదు. కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అని పేరుంది. దానిని సార్థకం చేసుకోవడానికి.. దళారులు, పైరవీకారుల రాజ్యం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నది. ఏనాడు రైతుల గురించి ఆలోచించి, మంచి పనులు చేస్తామనే ఉద్దేశం లేదు. మంచిగున్నటు వంటి ధరణిని బంగాళాఖాతంలో వేస్తమంటున్నరు. రైతులే కాంగ్రెసోళ్లను నడిసముద్రంలో వేసే రోజు దగ్గరలోనే ఉంది. సీఎం కేసీఆర్‌కే మద్దతిస్తం.

*-ద్యావత్ రాజగంగారాం, రైతు, నిర్మల్.*



# ధరణి ఎత్తేస్తే పైరవీకారులదే రాజ్యం

.. మధ్యపేజీలో

**పైసలు ముట్టజెప్పనిదే ఫైలు ముందుకు కదలదు..**

- పటేల్, పట్వారీ వ్యవస్థలు మళ్లీ పుట్టుకొస్తయ్..
- పట్టా కావాలంటే డబ్బులు ముట్టజెప్పాల్సిందే..
- మళ్లీ పాత పద్ధతిని తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర

**ధరణిని ఎత్తేస్తే ఏమైతది..** దళారులు, పైరవీకారుల రాజ్యం పుట్టుకొస్తది. పైసలు ముట్టజెప్పందే ఫైలు ముందుకు కదలదు. ఏండ్లకేండ్లు, దుమ్ము పట్టినా సరే ఆ దస్త్రాన్ని పట్టించుకునే నాథుడు ఉండడు. ఇంకా.. భూ రికార్డులు మారుతయ్. రాత పద్ధతి ఉంటుంది కాబట్టి భూ యజమానులకు తెలియకుండా ఒకరి భూమి మరొకరి పేరిట మార్చుకోవచ్చు. భూదందాలు, సెటిల్మెంట్లకు తెరలేసి గొడవలు, ఘర్షణలకు అవకాశం ఏర్పడుతుంది. పచ్చని పైరుతో కళకళలాడాల్సిన పల్లెలు రక్తంతో తడిసి ముద్దయ్యే చాన్స్ ఉంది. రైతుబీమా, రైతుబంధును పైరవీకారులు, దళారులు లంచాలు ఇవ్వనిదే అమలు చేయారు. ఎన్నారైల భూములకు కూడా రక్షణ లేకుండా పోతుంది. దీంతో కబ్జాకోరులు పుట్టుకొస్తరు. ఫలితంగా సన్న, చిన్నకారుల జీవితాలు బుగ్గిపాలవుతాయి. మొత్తానికి అన్నదాతలు తమ ఉనికినే కోల్పోయే ప్రమాదం ఉంది.

*- నిర్మల్, నవంబర్ 23(నమస్తే తెలంగాణ)*

# మూడు గంటలతో ముప్పుతిప్పలే

**కాంగ్రెస్ పాలనలో ప్రత్యక్ష నరకం చూపిన్రు**

- కరెంట్ కోసం వేడుకున్నా కనికరించలే
- 'హస్తం'ను నమ్మి కష్టాలు కొనితెచ్చుకోలేం
- సీఎం కేసీఆర్ వల్లే పండుగలా వ్యవసాయం
- 24 గంటల ఉచిత విద్యుత్‌తో రంది లేకుంట పంటలు

**"కాంగ్రెస్ పాలనంటేనే దరిద్రం.** కరెంట్.. నీళ్లు లేక నరకం అనుభవించినం. పంట కాపాడుకునేందుకు రాత్రీ పగలూ పొలాల పొంటే తిరిగేటోళ్లం. మస్తు మంది పురుగూ..బూసి కుట్టి చనిపోయిన్రు. గసొంటి కష్టాలు మళ్లా రాకూడదు. అప్పటి రోజులు తల్సుకుంటనే భయమైతంది. గిప్పుడు ఎలక్షన్లు వచ్చినయని మళ్లస్తన్రు. 3 గంటల కరెంటిస్తమంటున్నరు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్నరు. తెలిసీ.. తెలియక ఏదేదో మాట్లాడుతున్రు. మళ్లా ముప్పుతిప్పలు పెట్టేందుకు తయారైతన్రు.'' అంటూ రైతులు మండిపడుతున్నారు. 'హస్తం'ను నమ్మి కష్టాలు కొనితెచ్చుకోలేమని, తర్వాత గోస పడుడేనని చెబుతున్నరు. సీఎం కేసీఆర్ ఇచ్చే 24 గంటల కరెంట్‌తో రంది లేకుంట ఎవుసం చేసుకుంటున్నామని, మా క్షేమం కోరే బీఆర్ఎస్‌నే మరోసారి గెలిపించుకుంటామని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

*- నిర్మల్, నవంబర్ 23 ( నమస్తే తెలంగాణ)*

## మరోసారి మోసపోం..

24 గంటల ఉచిత కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ పాలనను వదిలి.. మూడు గంటలు ఇస్తామంటున్న నయవంచిత కాంగ్రెస్‌కు అవకాశం ఎందుకిస్తం. అంతకుముందు పదకొండు సార్లు కాంగ్రెస్ పాలనను చూసినం. ఏం చేసిన్రో, ఎంతటి దుర్భర స్థితిలో బతికినమో తెలుసు. గిప్పుడు మళ్లీ అధికారదాహంతో వంచించడానికి వస్తున్నరు. అమలుకాని హామీలు ఇస్తూ మరోసారి మోసం చేయాలని చూస్తున్నరు. ఒకరేమో 10 హెచ్‌పీ పెడతామంటరు. మరొకరేమో రైతుబంధు ఎత్తేస్తమంటరు. ఇంకొకరేమో ధరణిని వద్దంటరు. ఇందులో ఎవరి మాట నమ్మాల్నో అర్థం కావడం లేదు. వాళ్లేమైనా గెలుస్తరా, చస్తరా..

*- దానవేణి రాజేందర్, రైతు, కన్నాపూర్, కడెం.*

